

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



మంగళవారం, 30 జనవరి 2024




# జగన్ ప్రభుత్వంలో రూ.91,253.29 కోట్లకు లెక్కేది..?

* కొత్త అప్పుల కోసం రివర్స్ బారోయింగ్ అంటూ వింత పదం తెచ్చారు
* రివర్స్ బారోయింగ్ ద్వారా తెచ్చిన రూ. 91,253.29 కోట్లు ఎక్కడికి వెళ్లాయో అంతుబట్టడం లేదు
* ఆ అప్పుల సొమ్ము ఎటు పోయిందో ముఖ్య అధికారికే తెలుసు
* బడ్జెట్ లో లెక్క చూపాల్సిన సమయంలో అధికారుల్లో ఆందోళన
* ప్రజాధనానికి లెక్క లేకుండా పాలించిన జగన్ ప్రభుత్వం
* విదేశీ బ్యాంకులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టాయి
* ఒక్క విలేకరుల సమావేశం కూడా పెట్టలేని సీఎం దేనికి సిద్ధమో చెప్పాలి
* జగన్ గారూ.. మీ పాలనపై చర్చకు సిద్ధమా? తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మీడియా ముందు చర్చిద్దాం
* సిద్ధం అంటూ తన కార్యకర్తల్లో ఉన్మాదాన్ని నింపుతున్న వైసీపీ నాయకుడు
* భీమిలి సభలో వైసీపీ తీరు... వారి పైశాచికానందం కోసం చేసిన పెడ పోకడలను ఖండిస్తున్నాం
* విజయవాడ విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'అప్పులతోనే నాలుగున్నర ఏళ్ల పాటు పాలన సాగించిన జగన్ ప్రభుత్వంలో ఇప్పటి వరకు కనివినీ ఎరుగని సరికొత్త అప్పుల వ్యవహారం బయటపడింది. ప్రభుత్వం తీసుకొచ్చిన అప్పుల్లో అక్షరాలా రూ.91,253.29 కోట్లకు లెక్క తేలని వింత పరిస్థితి కనిపిస్తోంద'ని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు చెప్పారు. ఇది ప్రభుత్వం తీసుకొచ్చిన సాధారణ అప్పు కాదు.. కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న రుణం కాదు... ఏయే ఇతర మార్గాల్లో ఇంత భారీగా అప్పులు తీసుకున్నారో కూడా తెలీడం లేదు... ఇదంతా ఒక ఎత్తయితే తీసుకొచ్చిన అప్పును దేనికి ఖర్చు చేశారో, ఎవరికి ఇచ్చారో కూడా తెలియని అంతుపట్టని స్థితిని రాష్ట్ర ఆర్థికశాఖ అధికారులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఇది చాలా సీరియస్ విషయం.. ఫిబ్రవరి 4వ తేదీ నుంచి మొదలుకానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ఈ మొత్తానికి లెక్క చెప్పేందుకు వింత ఆర్థిక పదాన్ని 'రివర్స్ బారోయింగ్' పేరుతో జగన్ ప్రభుత్వం చూపించాలని చూస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మొదటి నుంచి రివర్స్ లోనే పాలన సాగించిన వైసీపీ ప్రభుత్వం.. అప్పులకు సైతం రివర్స్ బారోయింగ్ అని పేర్కొనడం విశేషమని ఆయన ఎద్దేవా చేశారు. విజయవాడలో సోమవారం శ్రీ నాదెండ్ల మనోహర్ గారు విలేకరుల సమావేశం నిర్వహించారు. తన నాలుగేళ్ల పాలనలో ఏనాడూ పత్రికా విలేకరుల సమావేశం కూడా ఏర్పాటు చేయని ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ చిత్రపటాన్ని జనసేన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఉంచి, ఆయనే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రకటించారు. ఈ సమావేశంలో శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "జగన్ ప్రభుత్వంలో తీసుకొచ్చిన అప్పులకు, పక్కదారి పడుతున్న డబ్బులకు లెక్కే లేదు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంలో లేని కొత్త పదాన్ని రివర్స్ బారోయింగ్ పేరుతో తీసుకొచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి చెల్లుతుంది. దీన్ని ఆర్థిక శాఖ అధికారులు కూడా సభకు లెక్క చెప్పేందుకు భయపడే పరిస్థితి తీసుకొచ్చారు. చివరి సమావేశాల్లో లెక్క చెప్పాల్సిన పరిస్థితుల్లో ఓ ముఖ్య అధికారి నీడన దాక్కుని ఉన్న లెక్కలు ఇప్పుడు బయటపెట్టాల్సిన సమయం వచ్చింది. ఈ లెక్కలను పక్కదారి పట్టించేందుకు వైసీపీ నాయకత్వం కొత్త ఎత్తుగడలు వేస్తోంది.

## * ఏటా రివర్స్ బారోయింగ్ ద్వారా చేసిన అప్పులకు లెక్కేదీ..?

వైసీపీ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన తర్వాత ఏటా రివర్స్ బారోయింగ్ పేరుతో అప్పులు చేసింది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో రివర్స్ బారోయింగ్ ద్వారా చేసిన అప్పు రూ.17,391.43 కోట్లు. లెక్కల్లో చూపించేది రూ.39,371.56 కోట్లు. ఈ మొత్తానికి రివర్స్ బారోయింగ్ అప్పు అదనం. అంటే మొత్తంగా ఆ ఆర్థిక సంవత్సరంలో రూ.56,762.99 కోట్లు అప్పు చేశారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రివర్స్ బారోయింగ్ ద్వారా రూ.30,764.27 కోట్లు రుణం పొందారు. మొత్తంగా అప్పు రూ.85,931.78 కోట్లు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రివర్స్ బారోయింగ్ పేరిట రుణం రూ.33,843.69 కోట్లు. మొత్తంగా అప్పు రూ.58,856 కోట్లు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రివర్స్ బారోయింగ్ పేరిట రుణం రూ.9,253.90 కోట్లు. మొత్తం అప్పు రూ.61,762.24 కోట్లు. ఈ అప్పులు ఎందుకు, ఎవరి కోసం చేశారన్నది వివరాలు లేవు. అప్పులకు రైటాఫ్ చేశారా..? లేదంటే అప్పులకు వడ్డీలు కట్టారా? సంక్షేమ పథకాలకు మళ్లించారా..? కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చారా..? సాగునీటి ప్రాజెక్టులను నిర్మించారా..? అసలు ఈ డబ్బును ఏం చేశారన్నది ఇప్పటికీ తెలియడం లేదు. 2021-22 ఆర్థిక సంవత్సరం ఒక్క నెలలోనే రూ.25,918 కోట్లు రివర్స్ బారోయింగ్ ద్వారా తీసుకురావడం అంటే సాధారణ విషయం కాదు. ఇప్పటి వరకు ఈ వివరాలను బయటకు రానీయకుండా తొక్కిపట్టారు. అయితే ఎన్నికల చివరి సంవత్సరం లెక్క చెప్పాల్సిన సమయంలో ఈ లెక్కలు కలవరపెడుతున్నాయి. దీనిపై కచ్చితంగా కాగ్ లాంటి సంస్థ దర్యాప్తు చేసి, నిజానిజాలు వెలికితీయాలి. ఈ ప్రభుత్వం తన లెక్కల ప్రకారం రూ.1.72 లక్షల కోట్లనే అప్పు చేశామని చెబుతున్నప్పటికీ రివర్స్ బారోయింగ్ ద్వారా మొత్తంగా తీసుకున్న అప్పులు రూ.2.69 లక్షల కోట్లుగా తేలుతోంది. ఈ మొత్తంలో కార్పొరేషన్ల ద్వారా సేకరించిన రుణాలు కలపలేదు.

## * చర్చకు జనసేన సిద్ధం... మీరు సిద్ధమా..?

ఇలా బరితెగించి ప్రజాధనాన్ని పక్కదోవ పట్టించిన వైనంపై చర్చించేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉంది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మీడియా ఎదురుగానే దీనిపై ముఖ్యమంత్రి చర్చకు సిద్ధం కావాలి. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సమస్యలపై చర్చకు ఎల్లప్పుడూ జనసేన పార్టీ సిద్ధంగా ఉంటుంది. అన్ని రంగాల్లో అన్ని రకాలుగా ప్రజలను దోచేసి, వారిని నానా ఇబ్బందులు పాలు చేసిన ప్రభుత్వం సిద్ధం అంటూ ప్రచారం చేసుకుంటోంది. కరోనా సమయంలో అన్ని ప్రభుత్వాలు ప్రజలకు అండగా నిలిస్తే ఈ ప్రభుత్వం మాత్రం రూ.21 వేల కోట్లు అదనంగా పన్నులను వేసి పిండుకుంది. ఇది నిజంగా సిగ్గుపడాల్సిన విషయం. జనసేన ప్రజోపయోగ విషయాల్లో ప్రజలకు అండగా నిలిచేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. గడిచిన నాలుగున్నర ఏళ్లలో ప్రజలకు ఏం చేశామో మీడియా ముఖంగా కూడా సమావేశం ఏర్పాటు చేసి చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉన్న ఈ ముఖ్యమంత్రి సిద్ధం అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. అందుకే నేటి మా పత్రికా సమావేశంలో ఆయనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించి, ఆయన చిత్రాన్ని ప్రెస్ మీట్ లో పెట్టాం. పాలన చేతకాక, విద్వేషాలను రగిలించాలని చూస్తున్న ఈ ముఖ్యమంత్రి పక్కదోవ పట్టిన సొమ్ములకు కచ్చితంగా సమాధానం చెప్పాలి.

## * ఎందుకు సిద్ధమో చెప్పాలి?

రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాల మీద ఫోటోలు వేయించుకొన్నందుకు సిద్ధం అంటున్నారా? ప్రభుత్వ భవనాలను తాకట్టు పెట్టినందుకు సిద్ధం అంటున్నారా? గంజాయిని రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చినందుకు సిద్ధం అంటున్నారా? 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకొంటే వాళ్ళ కుటుంబాలను ఆదుకోకుండా వదిలేసినందుకు సిద్ధం అంటున్నారా? పోలవరం ప్రాజెక్టుని ముంచేసినందుకు సిద్ధం అంటున్నారా? ఆంధ్ర ప్రదేశ్ ను రాజధాని లేని రాష్ట్రంగా చేసినందుకు సిద్ధం అంటారా? పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని భారీగా రూ.35 వేల కోట్లు స్కామ్ చేసినందుకు సిద్ధం అంటున్నారా? వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థలోను అస్తవ్యస్త విధానాలు అవలంభించింది.

## * విదేశీ బ్యాంకులు రాష్ట్రాన్ని బ్లాక్ లిస్టులో ఉంచాయి

వైసీపీ ప్రభుత్వ పాలన చేతకానితనం వల్ల ఏషియా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టిమెంట్ బ్యాంకు, బ్రిక్స్ బ్యాంకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని బ్లాక్ చేశాయి. రాష్ట్ర పరువును జగన్ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో తీసేసింది. ఇప్పుడు ఈ అప్పులకు లెక్క లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజాధనం ఎంత దుర్వినియోగం అయిందో దీన్ని బట్టి అర్థం అవుతోంది. ముఖ్యమంత్రి సిద్ధం అంటూ ప్రచారం చేసుకుంటున్నారు..? ప్రజలను అన్ని రకాలుగా ఇబ్బంది పెట్టి, సమస్త రంగాలను నాశనం చేసి, మరోసారి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడానికి వైసీపీ సిద్ధంగా ఉందా..? అని ప్రశ్నిస్తున్నాం.

## * విద్వేషాలు పెంచి శాంతిభద్రతల సమస్య సృష్టించాలనే కుయుక్తి

ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నాం అంటే ఆయా ప్రాంతీయ సంస్కృతులను ప్రతిబింబించేలా కళాకారుల ప్రదర్శనలు చేస్తారు. వైసీపీ మాత్రం భీమిలిలో నిర్వహించిన సభలో విపక్ష నాయకుల బొమ్మలను ఏర్పాటు చేసి వాటికి పంచ్ బ్యాగులను పెట్టి, కార్యకర్తలను వాటితో కొట్టిస్తూ విద్వేషం నింపాలని ప్రయత్నిస్తోంది. తమ ప్రభుత్వం పని అయిపోయిందని అర్థం అయింది కాబట్టే విద్వేషాలను కార్యకర్తల్లో రెచ్చగొట్టి శాంతిభద్రతల సమస్యను సృష్టించాలని కుయుక్తులు పన్నుతున్నారు. ఇలాంటి విద్వేషపు పనులను జనసేన పార్టీ ఖండిస్తుంది. జనసేన పార్టీ తరఫున ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ఎప్పటికప్పుడు శాఖలవారీగా ఎండగడుతూనే ఉన్నాం. దీనిని సరిజేయాల్సిన ముఖ్యమంత్రి తనకేం పట్టదన్నట్లు ప్రవర్తిస్తున్నారు.

## * త్వరలోనే శ్రీ పవన్ కళ్యాణ్ పర్యటనలు

మా అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పదేపదే చెప్పిన మాటే మళ్లీ చెబుతున్నా... మేం ఎన్టీయే మిత్రపక్షంగా ఉన్నాం.. ఉంటాం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా శ్రీ పవన్ కళ్యాణ్ గారు పొత్తులపై నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే శ్రీ పవన్ కళ్యాణ్ గారి రాష్ట్ర పర్యటనలు ఉంటాయి. ఎక్కువ నియోజకవర్గాలు కవర్ అయ్యేలా తగు ప్రణాళిక ఉంటుంది. బహిరంగసభలతోపాటు నాయకులు, కార్యకర్తల సమావేశాలు కలిపి పర్యటనలు ఉంటాయి. జనసేన ఎలాంటి నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర ప్రజల విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెటుకొనే తీసుకుంటుంది" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు, విజయవాడ నగర, ఉమ్మడి కృష్ణా జిల్లా నేతలు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 30 జనవరి 2024






## సి.యస్.పురం జనసేన ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: కనిగిరి నియోజకవర్గం, సి.యస్.పురం మండలం జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గం సమన్వయకర్త వరికూటి నాగరాజు విచ్చేసి పార్టీ బలోపేతం గురించి కార్యకర్తల వద్ద నుండి తగు సలహాలు సూచనలు తీసుకొని వారికి పార్టీ బలోపేతం దిశగా ఎలా కార్యాచరణ చేయాలని సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియన్ ట్రస్ట్ ప్రకాశం జిల్లా అడ్మిన్ కొంకాల రామ్మోహన్, జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్ కుమార్, లాయర్ అనిల్, ఉల్లిపాయల సుబ్బారాయుడు, పోర్లా రాంబాబు, సంగిశెట్టి వెంకట్రావు, రాజా, సంగిశెట్టి సురేష్, తోట బాబు, సాయి, వెంకట్రావు, శ్రీను, ఊస శీను, నారాయణ, ప్రసాదు, సుబ్బారావు, వరాలు, శివ, రాము, తిరుపతయ్య, అభి లక్ష్మి, బండారు కళ్యాణ్ బాబు, మన్నేపల్లి కళ్యాణ, గురు శంకర్, మధు రవీంద్ర జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంగపల్లి గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ




శతఘ్ని న్యూస్: కనిగిరి, హనుమంతునిపాడు మండలం నాయకులు ఆకుపాటి వెంకట్రావు ఆధ్వర్యంలో వెంగపల్లి గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణను కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు మరియు కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కలసి జనసేన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రహిముల్లా, జిల్లా సంయుక్త కార్యదర్శి దేగల దొరస్వామి, ప్రకాశం జిల్లా యంగ్ ఇండియన్ ట్రస్ట్ అడ్మిన్ కొంకాల రామ్మోహన్, జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్ కుమార్, పామూరు మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, లాయర్ అనిల్, చంద్ర, కూడలి మల్లికార్జున, కూడలి శ్రీనివాసు, కొండలరావు, నాగయ్య, రోశయ్య, సురేష్, చరణ్, మధు, సూర్యనారాయణ, నరేష్ మరియు జనసేన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉమ్మడి గుంటూరు జిల్లాలో వాడ వాడలో జనసేన జెండాని ఎగరవేస్తాం: గాదె



శతఘ్ని న్యూస్: బాపట్ల నియోజకవర్గం: జనసేన పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ సూచనల మేరకు కర్లపాలెం మండల ఉపాధ్యక్షులు – చిలకల సురేంద్రబాబు, చింతాయపాలెం గ్రామ అధ్యక్షులు – పెదమల్లు వేంకటేశ్వర్లు. గణపవరం గ్రామ అధ్యక్షులు – ఇమడాబత్తిన వెంకయ్య నాయుడు వీరి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో జనసేన జెండా ఆవిష్కరణ చేసిన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు జరిగింది. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ.. ఈ ఐదేళ్లలో అధికార ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని, బటన్ నొక్కుతున్న అని చెప్పి మన డబ్బులు మనకే ఇస్తూ మభ్యపెడుతూ రాక్షస పాలన చేస్తున్నారని దుయ్యపట్టారు. ఈ ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే గారు ఇసుకను బకాసురుడులాగా అమ్ముకొని మరి జేబులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో జనసేన – తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వమేనని ప్రజలు మరియు జనసైనికులు అందరూ కూడా పవన్ కళ్యాణ్ గారి నిర్ణయాన్ని గౌరవించి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ నాయకులను కలుపుకొని బాపట్ల నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్ధిని భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా సూచించారు. తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ.. బాపట్ల నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు ఏ విధంగా దోచుకుంటున్నరాని ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం – జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్ధి గెలవటం తధ్యమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన శివన్నారయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసీకుమారి, జనసేన పార్టీ శ్రేణులు & తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వెంకటలక్ష్మికి భారత సేవా రత్న పురస్కారం



శతఘ్ని న్యూస్: గాజువాక: మూడు దశాబ్దాలుగా ఎంతోమందికి రక్తం అందించి తాసుబెల్లి ఫౌండేషన్ సంస్థ ప్రాణదాతలుగా నిలిచిందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ కొనియాడారు, ఆదివారం ఇక్కడ ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, అక్కయ్యపాలెం రైతు బజార్ వద్ద సాయి బాలాజి ఫంక్షన్ హాల్ లో వివిధ రాష్ట్రాల్లో రక్తదానము తో పాటు వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న 130 మంది సమాజ సేవకులకు భారత సేవా రత్న పురస్కారాలను తాసుబెల్లి ఫౌండేషన్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తమ్మిరెడ్డి శివ శంకర్ పాల్గొని మాట్లాడుతూ, సౌబిండి వెంకటలక్ష్మి చేసిన సేవలు గుర్తించి భారత సేవా రత్న పురస్కారం తో మేమంతా ఆమెను సత్కరించటం అభినందనీయమని అన్నారు, అలాగే దేశవ్యాప్తంగా తాసుబెల్లి ఫౌండేషన్ వినూత్న రీతిలో సేవలు అందిస్తుందన్నారు. అన్ని ప్రాంతాల్లోనూ రక్తదాన శిబిరాలు నిర్వహించి అవసరమైన ప్రతీ ఒక్కరికి కూడా రక్తం అందజేయడం ఎంతో ప్రశంసనీయమన్నారు.. ఇటువంటి సంస్థ కార్యక్రమాల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. మాజీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, తెదేపా నాయకుడు ఆడారి కిషోర్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ తాసు బెల్లి ఫౌండేషన్ సేవలు స్పూర్తిదాయకం అన్నారు. సంస్థ గౌరవ అధ్యక్షులు, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు చెందిన సమాజ సేవకులను, రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎంతోమంది 100 సార్లకు పైగా రక్తదానం చేసిన వారున్నారన్నారు. సంస్థ చైర్మన్ శంకర్ నాయుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 130 మంది సేవకులను భారత సేవా రత్న పురస్కారాలతో సత్కరించుకోగలిగామన్నారు. రక్తదానం తో పాటు వీరు అనేక రూపాల్లో తమ వినూత్న సేవలు అందిస్తున్నారన్నారు. ఫౌండేషన్ ట్రస్టీలు ఎర్రము శెట్టి సురేష్, ఎస్. వెంకటలక్ష్మి, అఖిల్ నాయుడు, నవీన్ పెద్దమల్ల, కరణం కళావతి తో పాటు డాక్టర్ వర్మ పలువురు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 30 జనవరి 2024








## అన్యాయంగా విధుల నుంచి తొలగించిన కార్మికులకు న్యాయం జరిగే వరకూ జనసేన పార్టీ పోరాడుతుంది

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండలం ఇలా చోడవరం గ్రామంలో గల సిపిఎఫ్ ఆక్వా పరిశ్రమలో అన్యాయంగా ఎటువంటి కారణాలు తెలుపకుండా విధుల నుంచి పనిచేస్తున్న కార్మికులను తొలగించడం జరిగింది. విధులు కోల్పోయిన కార్మికులు నిర్మల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి లోకం మాధవికి వచ్చి తెలపగా విషయం తెలుసుకున్న మాధవి గత మూడు నెలలుగా జరుగుతున్న పోరాటానికి మద్దతు తెలపడానికి రావడం జరిగింది. లోకం మాధవి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి కలిసిమెలిసి ఉన్న కార్మికుల్లో చిచ్చు పెట్టి తొలగించని కార్మికుల్లో కొందరిని విధుల్లోకి తీసుకొని మిగిలిన వారిని రోడ్డుమీద పడేయడం పరిశ్రమ యాజమాన్యానికి తగదని, గత మూడు నెలలుగా పరిశ్రమ నుంచి తొలగించడంపై ఒప్పంద కార్మికులు నిరసన వ్యక్తం చేయడంతో అందులో కొందరు కార్మికులను తీసుకొని మిగిలిన వారిని పక్కన పెట్టేసారు. పరిశ్రమలకి ఆనుకుని ఉన్న గ్రామాలలో ఉన్న స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, అన్యాయంగా తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని జనసేన పార్టీ తరుపున తమ పోరాటం ఆగదు అని తెలియచేశారు.

## కావలిలో జనసేనలో భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: ఆదివారం సాయంత్రం కావలి మునిసిపాలిటీ పరిధిలోని 10వ మరియు 11వ వార్డ్ కలిపి ఏర్పాటు చేసిన జనసేన సమావేశమును తాశిఫ్, మాల్యాద్రి, మనోహర్, లాయర్ సిద్దు ఆధ్వర్యములో కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో మహిళలు వార్డు యువకులు, పెద్దలు పాల్గొనగా నిర్వహించడము జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీలోకి అధికారికంగా కావలి నియోజకవర్గ ఇంఛార్జి అళహరి సుధాకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు, టౌన్ అధ్యక్షుడు పోబ్బ సాయి, అళహరి సుధాకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించింది మనకోసం, మన పిల్లల వారి పిల్లల భవిషత్తు కోసం. యుగానికి ఒక పురుషుడు పుడతాడు అలాంటి నిస్వార్థ వ్యక్తి పవన్ అని, నా వెనుక బలం అతనే అని అలానే నేను కావలి నియోజకవర్గం తరుపున మీకు నేను అండగా ఉంటానని, ఈ దోపిడీ ప్రభుత్వాన్ని పారదోలకపోతే మన ఇల్లు, స్థలాలు, పొలాలు కూడా వైసీపీ ప్రభుత్వం దోచుకుంటుంది అని కావున ప్రతీ ఒక్కరూ మీ కోసం మీపిల్లల భవిష్యత్తు కోసం తప్పక జనసేన, తెలుగుదేశం కూటమి అభ్యర్థికి ఓటువేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకో వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని చెప్పారు. పవన్ కళ్యాణ్ జనసైనికులకు అండగా ఉండేందుకు లీగల్ సెల్ ను ఏర్పాటు చేశారని ఎట్టి పరిస్థితులలో మీమీద ఏలాటి అక్రమకేసులు పెట్టినా పార్టీ లీగల్ సెల్ అండగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమములో నాయకులు కృష్ణయ్య, నాగార్జున, మస్తాన్, శరణ్, అజయ్, నవీన్, మురళి, ఆలా శ్రీనాథ్, అగస్టిన్, జాని, రాజా మరియు వార్డ్ నాయకులు పాల్గొన్నారు.



## పవన్ బాటలో గిడ్డి సత్యనారాయణ



శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం ఉడిమూడి గ్రామానికి చెందిన జనసేన నాయకులు మాజీ పోలీసు ఉద్యోగి గిడ్డి సత్యనారాయణ. పవన్ కళ్యాణ్ స్పూర్తితో అనేక సేవా కార్యక్రమాలు చేశారు అలాగే నియోజకవర్గంలో ప్రజా సేవకుడిగా ముందుకు దూసుకుపోతున్నారు. ఉద్యోగ రీత్యా తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖలో పలు బాధ్యతలు నిర్వహించగా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ అకౌంట్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తూ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. ఎవరు కష్టాల్లో ఉన్న వాళ్ళకి అండగా సత్యనారాయణ నిలుస్తూ ప్రజా నాయకుడిగా పేరుపొందారు. జనసేన నాయకులు కార్యకర్తలతో నియోజకవర్గంలో శని, ఆదివారం పర్యటించారు ప్రజల సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలపై పరిష్కరించేలా ముందుకు సాగారు. ఈ పర్యటనలో సుమారు నాలుగు లక్షల రూపాయలు వికలాంగులకు వృద్ధులకు అనేక సేవలు ఆర్థికంగా చేయడం జరిగింది. దీనితో గిడ్డి సత్యనారాయణని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత సేవలో కొనసాగిస్తానని అందరికీ అందుబాటులో ఉంటూ పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేన గెలుపు కోసం, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడం కోసమే పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు వీరమహిళలు పాల్గొన్నారు.



## వైసీపీ నేతల ఉన్మాదం పరాకాష్టకు చేరింది



శతఘ్ని న్యూస్: గుంటూరు, రానున్న ఎన్నికల్లో పరాజయం తప్పదని నిర్ధారించుకున్న వైసీపీ నేతలు పైశాచికత్వం నిండిన పిశాచాల్లా ప్రవర్తిస్తున్నారని ప్రతిపక్ష నేతలపై దాడులకు తెగబడటంతో వారి ఉన్మాదం పరాకాష్టకు చేరిందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి విమర్శించారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబుల బొమ్మల పెట్టి వాటిముందు బాక్సింగ్ బ్యాగ్స్ పెట్టి పిడిగుద్దులు గుద్దించటంపై ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు దగ్గరయ్యే కొద్దీ వైసీపీ నేతల వికృత చేష్టలు ఒక్కొక్కటి బయటికి వస్తున్నాయని విమర్శించారు. అరాచక, అవినీతి, అసమర్ధ పాలనతో, దోపిడీలతో, దాష్టీకాలతో వైసీపీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. దీంతో ఓటమి కళ్ళముందే కదలాడుతుండటంతో ముఖ్యమంత్రి నుంచి కిందిస్థాయి నాయకుల వరకు విపరీత పోకడలు పోతున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణపై సత్తెనపల్లిలో రాళ్ళతో దాడి చేయటం పిరికిపంద చర్య అన్నారు. జనసేన-టీడీపీల దెబ్బకి సత్తెనపల్లిలో వైసీపీ ఖాళీ అయిపోయిందన్నారు. దీంతో అంబటికి దిక్కుతోచక భౌతిక దాడులకు ఉసిగొల్పుతున్నారని ధ్వజమెత్తారు. సిద్ధం అంటూ జగన్ రెడ్డి సమరశంఖం పూరించింది ఇలాంటి దాడుల చేయమనా అంటూ నిలదీశారు. రానున్న ఎన్నికల్లో ఓటమి నుంచి వైసీపీని ఏ శక్తీ కాపాడలేదన్నారు. వైసీపీపై ప్రజలు ఓట్లతో దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆళ్ళ హరి అన్నారు.

## జనసేనలో చేరిన నేతలను సత్కరించిన జయరాం రెడ్డి



శతఘ్ని న్యూస్: అనంతపురం నియోజకవర్గంలో నగరానికి చెందిన ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరిన కాయగూర లక్ష్మీపతి, సీనియర్ లెక్చరర్ గుత్తి మధుసూదన్, వెన్నెల కృష్ణ, పేరూరు శ్రీనివాస్ లను అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అందరం సమిష్టిగా, కలిసికట్టుగా పనిచేసి జనసేన – టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని చర్చించడం జరిగింది.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 30 జనవరి 2024




## శ్రీకాళహస్తిలో వైసీపీ నుండి జనసేనలో చేరికలు



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి ఉన్నత విద్యావంతులు ఆర్.సి.ఆర్ కాలేజి ప్రిన్సిపాల్, శ్రీకాళహస్తికి చెందిన డా.ఎన్.జి.ఏ ప్రసాద్ వారి మద్దతు దార్లతో కలిసి సోమవారం జనసేన పార్టీలో చేరారు. డా.ఎన్.జి.ఏ ప్రసాద్ కి నియోజకవర్గ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత ఎన్నికల్లో ప్రసాద్ వైసీపీ పార్టీ గెలుపుకోసం చాలా క్రియాశీలకంగా పని చేసి, వారి కాలేజిలో చదువుకున్న వేల మంది స్టూడెంట్స్ సైతం శ్రీకాళహస్తిలో వైసీపీ గెలుపుకి పనిచేశారు. ఈ 5 సంవత్సరాల పాలనలో ప్రజలు కోరుకున్న ఎలాంటి మార్పు జరగకపోవడంతో పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే యువత ఆశించే మార్పు సాధ్యం అని నమ్మి ఈరోజు పార్టీలో చేరుతున్నట్టు, శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో తనకి విశేషంగా పరిచయాలు ఉన్న వేల మంది విద్యార్థులను సైతం శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ గెలుపు కొరకు కృషి చేసేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ ఇంఛార్జి తోట గణేష్, మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్రశేఖర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## 47 వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి మండలం, అబ్బాపట్ల పల్లి, అబ్బాపట్ల పల్లి ఎస్టీ కాలనీ గ్రామాలలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి వినుత కోటా నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. గ్రామంలో ఒక్క సిసి రోడ్డు కూడా వేయలేదని, త్రాగు నీరు కుళాయి ఇళ్ళకి లేదని, స్ట్రీట్ లైట్లు లేవు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం అస్సలు లేదని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, జనసైనికులు భారత్, కిరణ్, మురళి, చెంచయ్య, చిరంజీవి, భార్గవ్, బ్రంహయ్య, శివ, నాయకులు, తోట గణేష్, పేట చంద్ర శేఖర్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, సురేష్, రాజేష్, గురవయ్య, జ్యోతి రామ్, హేమంత్ గౌడ్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## నందిగామలో పల్లె పధాన జనసేన



శతఘ్ని న్యూస్: ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గంలోని పల్లె పధాన జనసేన కార్యక్రమంలో భాగంగా నందిగామ మండలంలోని పెద్దవరం, చెరువు కొమ్ముపాలెం, పాత బెల్లంకొండ వారి పాలెం, గ్రామాలను పర్యటించి అక్కడ ఉన్న గ్రామస్థులను కలిసి వారి సమస్యలను స్వయంగా తెలుసుకొని వారికి ఆ సమస్యలకు పరిష్కారం ఏవిధంగా చేయాలి, ఏ విధంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి అని తెలియజేసి వాటిని త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని వారి భరోసా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఈ గ్రామాలను నేను పర్యటించడానికి వస్తున్న సమయంలో రోడ్ల దుస్థితి చాలా హీనంగా ఉందని, కనీసం ఈ గ్రామాలకు రవాణా సౌకర్యం కూడా అందించలేని ఈ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ విఫలమయ్యారని రమాదేవి అన్నారు. నవనందిగామ నిర్మాతలు అని చెప్పుకోవడం కాదు ఒకసారి ఓట్ల కోసం ఎన్నికల ముందు వచ్చారు కదా, ఇప్పుడు వచ్చి ఈ రోడ్లలో తిరిగి రోడ్ల దుస్థితి ఎలా ఉందని నేరుగా చూసి తెలుసుకోండి అని మీడియా ముఖంగా వారిని ప్రశ్నించారు. నిజంగా మీరు అభివృద్ధి చేసి ఉంటే మేము ఓపెన్ ఛాలెంజ్ కు సిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నాం. మీ అభివృద్ధి అజెండాలో రోడ్ల మరమ్మత్తు చేయాలనే పాయింట్ ని మీరు విస్మరించినట్లు ఉన్నారు, ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి ఎన్నో పాయింట్లు మీరు మీ అభివృద్ధి లో భాగంగా చేసుకుని అప్పుడు అడగండి ఓట్లు ప్రజలను. ఇకపోతే ఈ మూడు గ్రామాలు పర్యటించాక అన్ని గ్రామాల్లోనూ నా దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలు రోడ్లు, తాగునీరు, సాగునీరు, ఇక్కడ కనీసం పనికి తగిన జీతం కూడా అందడం లేదు, వేదాద్రి ఎత్తిపోతల పథకం, డ్రైనేజీ వ్యవస్థలు లేకపోవడం, వైద్య సదుపాయాలు తక్కువగా ఉండటం. పేరుకి ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఉన్నాయి, కానీ అందులో ఎమర్జెన్సీగా కావాల్సిన మెడిసిన్స్ కూడా అందుబాటులో లేకపోవడం వైసిపి ప్రభుత్వం ఎంతగా విఫలమయిందో ఇక్కడ పరిస్థితులను చూస్తే అద్దం పట్టినట్లు కనిపిస్తున్నాయి అని అన్నారు. తర్వాత చివరగా పాత బెల్లంకొండ వారి పాలెం గ్రామస్తులు జనసేన సిద్ధాంతాలు నచ్చి అక్కడ యువత 20 కుటుంబాలు జనసేన పార్టీలో రమాదేవి చేతులు మీదుగా కండువా కప్పించుకొని పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జన సైనికులు మరియు వీర మహిళలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## మహిళలతో జనసేన మాటామంతీ 16వ రోజు



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గం: జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటా మంతి కార్యక్రమంలో భాగంగా 16వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 22వ డివిజన్ బుడ్డప్ప నగర్ లో పర్యటించి ప్రజల నుంచి పలు సమస్యలు తెలుసుకుని ఈ విధంగా మాట్లాడారు. జగన్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను అన్ని రంగాలను సర్వనాసం చేసి రాష్ట్ర స్తుల ఆదాయాన్ని క్షీణింప చేసి ఇప్పుడు సిద్ధం అంటూ ప్రజలముందుకు వస్తు ప్రజలను మబ్యపెట్టాలని చూస్తున్నాడని అయినప్పటికీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయని, ఉద్యోగ ఉపాధి కల్పన లేక నిరుద్యోగిత రేటు పెరిగి రాష్ట్ర ప్రజలు వలసలు వెళ్ళే పరిస్థితులు దాపరించాయని ప్రజలు అన్ని గమనించి వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి సగణంపడానికి సిద్ధంగా ఉన్నారని కచ్చితంగా రాబోయేది జనసేన టీడీపీ ప్రభుత్వమే అని అన్నారు. దీనితో పాటు ఇక్కడ స్థానికంగా బుడ్డప్ప నగర్ కార్పొరేటర్ లీలావతి మొద్దునిద్ర వహిస్తూ డివిజన్ అభివృద్ధిని గాలికి వదిలేసారని.. దీనితో ఇక్కడ మంచింటి, మురుగు కాలువల సమస్యలతో పాటు దోమల బెడద కూడా ఎక్కువే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జనసేన తోనే మార్పు సాధ్యం



శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గం: సుండుపల్లి మండలం లోని పలు గ్రామాలలో కొండల్ తూర్పు, బడిసి లంక, తిమ్మసముద్రం, పాపన్నగారి పల్లి, కేతిరెడ్డిగారిపల్లి, గడ్డమీదపల్లి, నైనారివరిపల్లి, సుంటావారిపల్లి లలో 139వ రోజు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు సుండుపల్లె వీర మహిళ సుగుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ, వాటిని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ, జనసేన తోనే మార్పు సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు. మండలంలోని ప్రజలు జనసేన తెలుగుదేశం పార్టీకి ప్రజలు నీరాజనాలు అర్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలు జగన్ రెడ్డి పరిపాలన విసుగెత్తి ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపిపార్టీ మద్దతుదారున్ని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు ఎం. వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శ్రీనివాసులు, చౌడయ్య, కత్తి తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 30 జనవరి 2024





## రాజేశ్వరరావు బొంతు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరిన వైస్సార్సీపీ కార్యకర్తలు



శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, మలికిపురం గ్రామంలో జనసేన నాయకులు రాజేశ్వరరావు బొంతు ఆధ్వర్యంలో ఈదరాడ గ్రామం నుంచి నక్క రామారావు సమక్షంలో వైస్సార్సీపీ కార్యకర్తలు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజోలు నియోజకవర్గం సీట్ జనసేనకి కేటాయించిన సందర్భంగా ఆనందంతో సోమవారం రాజేశ్వరరావు ఇంటికి వచ్చి జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. రాజేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాజోలు సీటు జనసేనకి ప్రకటించిన సందర్భంగా చాలా గ్రామాల నుండి జనసేన పార్టీలో జాయిన్ అవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. దానిలో భాగంగా ఈరోజు మీరు జనసేన పార్టీలో జాయిన్ అయినందుకు అభినందిస్తూ వచ్చే తెలుగుదేశం జనసేన ప్రభుత్వంలో మీ అందరికీ మంచి జరుగుతుంది మీ అందరికీ పవన్ కళ్యాణ్, చంద్రబాబుగారు అండగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి రాము, వైస్ ఎంపిపి ఇంటిపల్లి ఆనందరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కరవాక గ్రామంలో రాజేశ్వరరావు బొంతు పర్యటన



శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, మామిడికుదురు మండలం, కరవాక గ్రామంలో జనసేన నాయకులు రాజేశ్వరరావు బొంతు పర్యటించి గ్రామ పెద్దలు ముఖ్యంగా పూర్వపు వైఎస్సార్, టీడీపీ పెద్దలకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు చంద్రబాబు నాయుడు దూర దృష్టితో కూడిన పేదల అభ్యున్నతికి తోడ్పడే కార్యచరణ జనసేన నాయకులు రాజేశ్వర రావు, వారి మిత్ర బృందం వివరించారు.

## అడబాల సత్యమణి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాజేశ్వరరావు బొంతు




శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, కేశనపల్లి గ్రామంలో కాలం చేసిన కీ.శే అడబాల సత్యమణి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జనసేన నాయకులు రాజేశ్వరరావు బొంతు, కేశనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అడబాల నాని తదితరులు.

## కంచిలి మండలంలో బెంతో ఒరియాల భారీ ర్యాలీ

శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం నియోజకవర్గం: కంచిలి మండలంలో బెంతో ఒరియా కులస్తులు భారీ ర్యాలీ నిర్వహించారు. కంచిలి జే యమ్ జే స్కూల్ నుండి స్థానిక మండల తహల్సీదార్ కార్యాలయం వరకు సుమారు 5వేల మంది జనాభాతో పెద్ద యెత్తున బెంతో ఒరియా ప్రజలు తమ కులనివాస పత్రాలు వెంటనే ప్రభుత్వం పునరుద్ధరణ చేయాలని నినాదాలతో హోరెత్తించారు. తహల్సిదార్ కార్యాలయానికి చేరుకుని యస్ హైమవతి గారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం కుల పెద్దలు డాక్టర్ జోగోబొదు దొళాయి, బెదోబోరో బిసాయి మాట్లాడుతూ అధికారులకు యెన్నో సార్లు వినతీ పాత్రలు అందించిన పక్కన పెట్టేస్తున్నారు మాపై తప్పుడు నివేదిక ఇవ్వడం బాధాకరం అని వ్యక్తం చేశారు. నిజమైన బెంతో ఒరియా గిరిజనులు అయిన మాకు బ్రిటిష్ కాలం నుండి 2003 వరకు రాజ్యాంగంలో హక్కులు కలిగివున్నది వాస్తవం కానీ ఇప్పుడు మాత్రం కనీసం నేటివిటి కూడా ఇవ్వడం లేదని తాము ఎక్కడ ఎదిగి పోతమో అని ఏటువంటి ప్రభుత్వ నిబంధనతో జి ఓ పాస్ లేకుడా అకారణంగా మా కుల ధృవీకరణ పత్రాలు, నేటివిటి ఆపివేశారు అని వాపోయారు. రాజకీయ లబ్ది కుట్రలో భాగంగా తమపై బీ సీ ఏ గా చిత్రీకరిస్తూ ఆదివాసులు చేస్తున్న రిరధార ఆరోపణ ర్యలికి రాష్ట్ర పశుసంవర్ధక మంత్రి సిదిరి అప్పలరాజు వెళ్లి సంఘీభావం తెలిపడం అవివేకం, శోచనీయం అని బాధ్యత గల పదవిలో ఉన్న మంత్రి ఇరు సామాజిక వర్గంల యొక్క పత్రాలు పరిశీలించడం పోయి ఆదివాసులకు మద్దతు పలికి బెంతో ఒరియా ప్రజల న్యాయ పోరాటానికి మనోభావాలకు భంగం వాటిల్లే విధంగా తీరును ప్రతినిధి రజినీ కుమార్ దొలయి, సుమన్ బిసాయి ఖండించారు. ఈ సందర్భంగా బెంతో ఒరియాలు ఆదివాసులకు శాంతియుత బహిరంగ చర్చలకు సిద్దమా అంటు పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు మారిన మాకు న్యాయం జరగడం లేదని కేవలం ఓటు కోసమే వాడుకోవడం పట్ల అవేదన చేశారు. ఇప్పటికీ ఐనా ప్రభుత్వం కళ్లు తెరచి దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న నిజమైన బెంతో ఒరియలకు గుర్తించి కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి న్యాయం చేయాలని భావి తరాల మనుగడ కాపాడాలని తాము ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నమని న్యాయం చేయాలని కోరారు. న్యాయం చేయని యడల ఇంతటితో ఆగదు మరింత ఉద్రిక్తం అవుతాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కులప్రజలు, కుల పెద్దలు, సీనియర్ సిటిజన్ లక్ష్మణ్ బిసాయి, భిమ్మో సాహు, దేవరాజు సాహు, బృందావన్ మజ్జి, గోపి బిసాయి, బృందావన్ సాహు, జయసేన్ బిసాయి, దుదిస్టి మజ్జి, సంతోష్ దొలయి తదితరులు పాల్గొన్నారు.




## కార్వేటి నగరంలో జనం కోసం జనసేన



శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు: కార్వేటి నగరం మండలం, కార్వేటి నగరం పంచాయతీ, బీసీ కాలనీలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి స్రవంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సూపర్ సిక్స్, తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ లోని పేదరిక నిర్మూలన పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. పవన్ కళ్యాణ్ స్వార్థం లేని వ్యక్తి, స్వలాబాపేక్ష లేని మహా మనిషి ఈ రాష్ట్ర ప్రజల కోసం అద్భుతమైన పథకాలను రూపొందించారు. ఈ పథకాలన్నీ కూడా ప్రజలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే పథకాలని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం అమోఘమైన పథకాలకు రూపకల్పన చేశారు. ఈ రెండు పార్టీల సిద్ధాంతాలు, మేనిఫెస్టోలు రాష్ట్రాన్ని సస్యశ్యామలం దిశగా తీసుకెళ్తాయని తెలియజేశారు. అందుకే నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి గతంలో ఎవరూ చేయలేని అభివృద్ధి, ప్రస్తుతం నారాయణ స్వామి విస్మరించిన అభివృద్ధి, సర్వరంగ సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజల కోసం పరితపించే గొప్ప నాయకులు జనసేన నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న 24 గంటలు మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆయన అభ్యర్థిత్వాన్ని నియోజకవర్గ ప్రజలందరూ బలపరచాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని ఓడించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, కార్వేటి నగర్ మండల కాపు యువసేన అధ్యక్షులు వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి రుద్ర, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు సూర్య నర్సింహులు, టౌన్ కమిటీ సీనియర్ నాయకులు రూప్ శేఖర్ రెడ్డి, టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి మనోహర్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటినగరం మండల బూత్ కమిటీ కన్వీనర్ సురేష్ రెడ్డి, కార్వేటి నగర్ మండల ఉపాధ్యక్షురాలు సెల్వి, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నమలై, జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీటి సరఫరా





శతఘ్ని న్యూస్: రాజోలు: మోరిపోడు గ్రామంనకు చెందిన జనసేన నాయకులు కామిశెట్టి రాజు కుమార్తె కామిశెట్టి శ్రీజ కనకమహాలక్ష్మీ పుట్టినరోజు సందర్భంగా వారు అందించిన ధనసహాయంతో ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతంతో సోమవారం త్రాగునీరు లేక ఇబ్బందిపడుతున్న గోంది పద్మరాజు కోలని మరియు సఖీనేటిపల్లి స్టీమర్ రేవు ప్రాంత ప్రజలకు జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత త్రాగునీటి సరఫరా చేయటం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 30 జనవరి 2024


## పంతం నానాజీ సమక్షంలో జనసేనలో చేరికలు



శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామం హార్బర్ పేటకు చెందిన యువత జనసేన పార్టీ మత్స్యకార నాయకులు పాలేపు ఈశ్వర్ మరియు వలసపాకల గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు సాగిరెడ్డి వెంకటేశ్వరరావు (పండు నాయుడు) పాలేపు శివ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ సమక్షంలో సుమారు 50 మంది యువత, మహిళలు ఒలేటి శ్రీను నాయకత్వంలో జనసేన పార్టీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు.

## కాట్రేనికోన మండలంలో పలువురిని పరామర్శించిన పితాని బాలకృష్ణ

శతఘ్ని న్యూస్: కాట్రేనికోన మండలం, నడవపల్లి గ్రామానికి చెందిన మట్టపర్తి సత్యవతి ఇటీవల మృతిచెందారు వారి కుటుంబ సభ్యులను, వేట్లపాలెం గ్రామానికి చెందిన పంతాడి కృష్ణమోహన్ రాజు ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను, సత్తెమ్మ చెట్టు గ్రామానికి చెందిన సానబోయిన లక్ష్మి నారాయణమ్మ ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను, వేట్లపాలెం గ్రామానికి చెందిన గుత్తుల నాగేశ్వరావు ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన పార్టీ పీఏసీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ, వీరవెంట మోకా బాల ప్రసాద్, పిల్లి గోపి, సంసాని పాండురంగారావు, మట్టపర్తి శంకర్, కడలి సత్యనారాయణ, పెమ్మాడి శ్రీను, కాలడి రాజు, ఒలేటి శ్రీను మొదలగువారు ఉన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన పితాని



శతఘ్ని న్యూస్: అమలాపురం రూరల్, మండలం సాకుర్రు గ్రామంలో జనసైనికుడు బొలిశెట్టి శివకు చెందిన ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోవడంతో అతని కుటుంబం రోడ్డున పడ్డారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర జనసేన పార్టీ పీఏసీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ వారిని పరామర్శించి, కుటుంబానికి సహాయంగా బట్టలు మరియు కొంత మొత్తంలో ఆర్థిక సహాయం అందించారు. వీరి వెంట బండారు వెంకన్నబాబు, ఆకుల గంగారావు, మేడిచర్ల ఆదిబాబు తదితరులు ఉన్నారు.

## మదనపల్లిలో జనసేన, టిడిపి ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: మదనపల్లి నియోజకవర్గం: మదనపల్లి జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రచారం 49వ రోజు బెంగుళూరు బస్టాండు, పెద్ద మసీదు రోడ్, అప్పారావు వీధి, మంగళవీధి నందు చేయడం జరిగింది. చిల్లర వ్యాపారస్తులు అదే విధంగా చిన్న చిన్న దుకాణాల వ్యాపారులు, వివిధ రకాల వ్యాపారం చేసే దుకాణాల యజమానులు మూకుమ్మడిగా స్వయంగా జనసేన నాయకులతో తమ సంపూర్ణ మద్దతు చెప్పారు. ఉమ్మడి అభ్యర్థులు ఈసారీ మదనపల్లిలో గెలవడం ఖాయం అని రాబోయేది జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వమేనని ముక్త కంఠంతో స్వయంగా చెప్పడం గమనించాల్సిన విషయం ఈ కార్యక్రమంలో మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు గారు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత, మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్ బాబు, మాజీ రెవెన్యూ ఆఫీసర్ బేల్దారి గోపాల్ మదనపల్లి జనసేన నాయకులు రూప, సిద్ధు, రమేష్, ధరణి జనసేన సోను కుప్పాల శంకర లక్ష్మి పతి నవాజ్, శేఖర్, బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖ మంత్రి బొత్స ఇలాకాలో గ్రంథాలయం లేకపోవడం సిగ్గు చేటు




శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం: ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యే ప్రతీ విద్యార్థి గ్రంథాలయాన్నే దేవాలయంగా భావిస్తారు. అలాంటి గ్రంథాలయాన్ని బొబ్బిలి మున్సిపాలిటీలో లేకుండా చేసిన ఘనత విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మరియు స్థానిక ఎమ్మెల్యే శంబంగి చినప్పలనాయుడు గారికే దక్కుతుంది. ఈ సమస్య కేవలం బొబ్బిలిలోనే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా అరకొరగా ఉన్న గ్రంథాలయాలు అన్నిటిలోనూ ఉంది. ఈ వైసిపి ప్రభుత్వం గ్రంథాలయ వ్యవస్థ నిధులను దారి మల్లించుకుని మొత్తం ఈ వ్యవస్థనే నిర్వీర్యం చేసే కుట్రకు నిరసనగానే ఈరోజు బొబ్బిలిలో చేస్తున్న జనసేన నిరాహార దీక్ష. బొబ్బిలి శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయం విషయంలో, అక్కడి విద్యార్థుల ఇక్కట్లు చూసి గత 6 నెలలు నుంచి జనసేన పార్టీ తరపున పలుసార్లు ప్రశ్నిస్తే, జనసేన పార్టీ ఒత్తిడి భరించలేక వైసిపి ప్రభుత్వం 3 నెలలు క్రిందట వారం రోజుల్లో మరమ్మత్తులు చేయించి అవసరమైన స్టడీ మెటీరియల్ మరియు కనీస మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చెప్పి గ్రంథాలయాన్ని ఖాళీ చేయిపించేసి, ఆ భవనం పైకప్పును కూల్చేశారు. ఇప్పటికి 3 నెలలు కావస్తున్నా ఒక్క ఇటుక పని కూడా చేయకుండా ఈరోజు బొబ్బిలిలో ప్రతిష్టాత్మకమైన గ్రంథాలయమే లేకుండా చేసేసారు. ఊరుకో వైన్ షాప్ పెట్టడానికి ఈ ప్రభుత్వం దగ్గర డబ్బులుంటాయి గాని, విద్యార్థులకు నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడే గ్రంథాలయం మాత్రం నడపలేరా?. విద్యా శాఖ మంత్రి సొంత జిల్లాలోనే గ్రంథాలయాల పరిస్థితి ఇలా ఉంటే, ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఇంకెంత దారుణంగా ఉంటుందో ఆలోచించాలి. విద్యార్థులు, నిరుద్యోగుల విషయంలో ఈ వైసిపి ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగానే ఈ నిరాహార దీక్ష. ఈ పనికిమాలిన దద్దమ్మ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఎలాగూ ఇవ్వలేకపోతున్నారు. కనీసం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు, లేక రాబోయే జనసేన తెదేపా ప్రభుత్వంలోనైనా వచ్చే ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుదామనే నిరుద్యోగులకు ఉన్న ఆశ, ఆస్తి ఇలాంటి గ్రంథాలయాలను కూడా వారికి దూరం చేస్తున్న వైసిపి తీరుని నిరసిస్తూ చేస్తున్న దీక్ష ఈ జనసేన నిరాహార దీక్ష. స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారుల నుంచి గ్రంథాలయం మరమ్మత్తులు, మౌలిక సదుపాయాలు విషయంలో స్పష్టమైన హామీ వచ్చే వరకు మా ఈ జనసేన నిరాహార దీక్ష కొనసాగిస్తామని తెలియజేస్తున్నాం. దూర దృష్టితో, స్టేట్ ఎక్స్పెక్ట్ ఆలోచించి చేపట్టిన జనసేన నిరాహార దీక్షకు మద్దతుగా బొబ్బిలి తెలుగు దేశం ఇంచార్జ్ శ్రీ బేబీ నాయన, జనసేన పీఏసీ సభ్యులు శ్రీమతి పడాల అరుణ, చీపురుపల్లి నియోజకవర్గం సమన్వయకర్త విసినిగిరి శ్రీనివాస్, సాలూరు నియోజకవర్గం సమన్వయకర్త గేదెల రిషి, రాజాం నియోజకవర్గం సమన్వయకర్త ఎన్ని రాజు, బొబ్బిలి తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు రాంబర్కి శరత్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ ఉపాధ్యక్షులు శ్రీ రౌతు రామ్మూర్తి నాయుడు, బొబ్బిలి నియోజకవర్గం మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, మరడాన రవి, బవిరెడ్డి మహేష్, వీరమహిళలు యామిని, రమ్య, అలివేణి, ఉమ్మడి విజయనగరం జిల్లా వివిధ మండలాల జనసేన అధ్యక్షులు, జనసేన నాయకులు, వీరమహిళలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు.

## కర్నూలులో ఐటీ & ఫార్మా సెక్టార్స్ ఏర్పాటుకు చంద్రబాబు హామీ



శతఘ్ని న్యూస్: కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకవర్గంలో రా కదలిరా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి కర్నూలులో ఐటీ & ఫార్మా సెక్టార్స్ ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు విన్నవించడం జరిగింది. చంద్రబాబు నాయుడు సభా వేదిక మీద లక్షలాది ముందు మీటింగ్లో వారి హామీని కర్నూలులో ఐటి హబ్స్ లేదా వర్క్ స్టేషన్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం తీసుకున్న తెలుగుదేశం పార్టీకి జనసేన కృతజ్ఞతలు తెలిపింది.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

మంగళవారం, 30 జనవరి 2024









## వెలిగొండ ప్రాజెక్టు మరియు మార్కాపురం ప్రత్యేక జిల్లా కోసం విజయవంతంగా రెండవ రోజు పాదయాత్ర

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం నుంచి మొదలైన వెలిగొండ ప్రాజెక్ట్ మరియు ప్రత్యేక జిల్లా కోసం జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ తలపెట్టిన పాదయాత్ర రెండవ రోజు పెద్దయాచవరం నుంచి మన్నంవారిపల్లే, నాయుడిపల్లే మీదుగా రాయవరం నుంచి కలుజువ్వలపాడు వైపుగా జనసంద్రంతో విజయవంతంగా సాగినది. ఈ పాదయాత్రకు మద్దతుగా గ్రామస్థులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టడం జరిగింది. జనసేన తలపెట్టిన ఈ పాదయాత్రకు దారివెంట తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, మార్కాపురం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఆయన పేరులోనే స్ఫూర్తి ఉంది

శతఘ్ని న్యూస్: నెల్లూరు: పద్మభూషణ్ డా మెగాస్టార్ చిరంజీవికి, కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డును ప్రకటించిన సందర్భంగా, నెల్లూరు జిల్లా చిరంజీవి యువత మరియు కాపురాక్స్ యంగ్ ఇండియన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, కేక్ కటింగ్, బాణాసంచా పేల్చి, నెల్లూరు నర్తకి సెంటర్ లో ఘనంగా పండగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, క్యాన్సర్ తో బాధపడుతున్న ఆరిగేళ్ల సూర్యతేజ అనే 3సంవత్సరాల కుర్రానికి రూ.20,000, అతని ట్రీట్మెంట్ కి గాను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు యేటూరి రవికుమార్, అఖిలభారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి కొట్టె వెంకటేశ్వర్లు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు ఈగి సురేష్, జిల్లా రాంచరణ్ యువత అధ్యక్షులు మేకల ప్రసాద్, జిల్లా వరుణ్ తేజ యువత అధ్యక్షులు గుర్రం కిషోర్, జిల్లా సాయి ధరమ్ తేజ్ యువత అధ్యక్షులు ఇంగిలేల విష్ణువర్ధన్, నోవా బ్లడ్ బ్యాంకు భవిశెట్టి కిషోర్, కాపురాక్స్ స్టేట్ ప్రో పసుమర్తి కిషోర్, ప్రశాంత్, గంగిశెట్టి నరసింహ, వెంకట సాయి, శివ, వరుణ్, సాయిప్రశాంత్, కిషోర్, సంతోష్, రాఘవనాయుడు, హేమచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కాకినాడ రూరల్ జనసేన పార్టీలో చేరికలు

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ మండలం, నేమం గ్రామం, గుత్తులవారి పాలెంలో జనసైనికులు నరాల ఈశ్వరరావు, పెంకే దుర్గా ప్రసాద్ నాయకత్వంలో రూరల్ మండల ప్రధాన కార్యదర్శి, పోసిన రాము, గ్రామ అధ్యక్షులు దాసరి శివ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ సమక్షంలో సుమారు 25 మంది జనసేన పార్టీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానం పలికారు.




## ఎన్ని రాజు ఆధ్వర్యంలో జడపేటలో జనసేనాని కోసం జన బాట



శతఘ్ని న్యూస్: జనసేనాని కోసం జనబాట కార్యక్రమంలో భాగంగా రేగిడి ఆముదాలవలస మండలంలోని వెంకట రంగరాయపురం (జాడపేట) లో పర్యటించిన రాజాం నియోజకవర్గం సమన్వయకర్త ఎన్ని రాజుకి గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జనసేన& టిడిపి మన ప్రభుత్వం వస్తుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పవన్ కళ్యాణ్ గారు నాయకత్వంలో ప్రజలకు మంచి చేకూరాలా విధి విధానాలు ఉంటాయని, గడపగడపకు వెళ్లి జనసేన టిడిపి ఉమ్మడి మేనిఫెస్టో వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, జన సైనికులు, జనసేన వీరమహిళలు, టిడిపి పార్టీ నాయకులు, టిడిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జగనన్న ఇళ్లల్లో కోట్ల రూపాయల అవినీతి



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు చేపట్టిన జనసేన విజయ పాదయాత్ర ఎనిమిదవ రోజైన సోమవారం మనుబోలు మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం కలిసి ప్రజా ప్రభుత్వ స్థాపనలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలనే ఆశయంతో ఈ విజయ పాద యాత్ర కొనసాగిస్తున్నారు. ఈ పాదయాత్రలో 8వ రోజు గోవిందరాజుపురం నుంచి మొదలై బండేపల్లి మడమనూరు వీరంపల్లి గొట్లపాలెం మీదుగా పొదలకూరు సరిహద్దు వరకు 20 కిలోమీటర్లు విజయాత్ర కొనసాగింది. ఈ విజయ పాదయాత్రలో గ్రామాలలో అనేక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకోవడం గ్రామాలలో ఉన్న ప్రతి సమస్యను కూడా రేపు ప్రజా ప్రభుత్వంలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా జగనన్న ఇళ్లలో కోట్ల రూపాయల అవినీతి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జగనన్న గ్రామాలనే నిర్మించామని చెప్పాడు కానీ ఇక్కడ కనీసం జగనన్న ఇళ్ల స్థలాల్లో గ్రావెల్ తోలు ఇచ్చినటువంటి పరిస్థితి కూడా లేదు పైన చూస్తే హై లెవెల్ హాయ్ వోల్టేజ్ కరెంటు తీగలు వెళ్తున్నాయి వాటి కింద ప్లాట్లు ఇస్తే వాళ్ళ పరిస్థితి ఏంది నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలలు అవుతుంటే ఇప్పటివరకు కూడా పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడం గానీ పేదవాడికి ఇళ్ల స్థలం ఇవ్వాలని ఆలోచన లేకుండా మసిబూసి మారేడు కాయ చేసే విధంగా మాటల గారడీతో కాలయాప చేసిన ఈ ప్రభుత్వానికి స్వస్తి పలికి రేపు జనసేన టిడిపిని ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ప్రజా సమస్యల పరిష్కారంలో నిమగ్నమై గ్రామాలను అభివృద్ధి చేసుకుంటాం. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం గుమినేని వాణి భవాని, వెంకటాచలం మండలం కార్యదర్శి శ్రీహరి, మనుబోలు మండల నాయకులు సుబ్రహ్మణ్యం, సుధాకర్, శీను, రమేష్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలి గ్రామం ఎస్ సి, మాదిగ సామజికవర్గం నుండి జనసేన లోకి చేరిక

శతఘ్ని న్యూస్: కొత్తపేట: ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామం కొమ్మరపేటకి చెందిన ఎస్ సి మాదిగ సామాజికవర్గానికి చెందిన పెద్దలు మరియు యువత నియోజకవర్గ ఇంచార్జి బండారు శ్రీనివాస్ సమక్షంలో ర్యాలి జనసేన కార్యాలయం నందు పార్టీలో చేరారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 30 జనవరి 2024








## బూరుగుపూడిలో పలువురు నేతలు, కార్యకర్తలు వైఎస్ఆర్సీపీకి గుడ్ బై

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, బూరుగుపూడి గ్రామంలో వైసీపీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు వైసీపీకి చెందిన 200 మంది రాష్ట్రంలో, రాజానగరం నియోజకవ్గంలో వైసీపీ పాలన పట్ల, నేతల తీరు పట్ల విసుగుచెంది, విరక్తి కలిగి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆలోచనలు, రాజకీయ లక్ష్యాలు, అలానే రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ అవిశ్రాంతంగా జనసేన పార్టీ ఉన్నతికి శ్రమిస్తున్న తీరు, బడుగు బలహీన వర్గాలకు చేయూతనందిస్తున్న పలు సేవా కార్యక్రమాలు, పేదల పక్షాన పోరాడుతున్న తీరు, వైసిపి అరాచక, అవినీతి, అసమర్థతను ఎండగడుతున్న తీరుకు ఆకర్షితులై బత్తుల బలరామకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన నేతలను జనసేన పార్టీలోకి కండువా వేసి సాధారంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిని చేసేవిధంగా అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ ఆవ భూముల పోరాట యోధుడు & రాజానగరం నియోజకవర్గం అఖిలపక్షం అధ్యక్షులు అడపా శ్రీనివాస్, మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, బూరుగుపూడి గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ముత్తా శశిధర్ నాయకత్వంలో మేము సిద్ధం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో పర్లోవపేట సమీపంలోని టిడ్కో గృహసముదాయాల వద్ద మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఈమధ్య కాలంలో ప్రజాప్రతినిధులు అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి, కాకినాడ ఎం.ఎల్.ఏ మాట్లాడుతున్న తీరుని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భీమిలిలో సిద్ధం అని జగన్మోహన్ రెడ్డి అంటారు, కాకినాడలో ఎం.ఎల్.ఏ ద్వారంపూడి ఎవరిని పడితే వారిని దమ్ముంటే నామీద పోటీ చేయి అని ఒకసారి పవన్ కళ్యాణ్ ని నామీద పోటీచేయమని, ఇంకోసారి చంద్రబాబు నాయుడిని నామీద పోటీచేయాలని అంటారు అని చెపుతూ, నేను ఈవేళ అంటున్నాను నేను మూర్ఖంగా మోడీని దమ్ముంటే నామీద ఇక్కడ పోటీ చేయమని అంటాను అది సాధ్యమా అని ప్రశ్నించారు. నిజంగా నీకు ధైర్యముంటే వాళ్ళు ఎక్కడ పోటీచేస్తారో అక్కడికి వెళ్ళి పోటీ చేయాలని అహంకారపు మాటలు మానాలని హితవు పలికారు. వచ్చే 60 రోజులలో కాకినాడ సిటిలో జరిగే ఎన్నికలలో ద్వారంపూడిని జనసేన పార్టీ ఓడిస్తాది, గాజు గ్లాసు గుర్తుమీద ఇక్కడ జనసేన పార్టీ పోటీ చేస్తాదనీ ఈ ఇరవై సంవత్సరాలలో ఏనాడైనా బయటివారొచ్చి ఇక్కడ అస్సెంబ్లీకి పోటీ చేసారా అని ప్రశ్నించారు. అందరిలా మీరు ఇన్ని కోట్లు తిన్నారు అన్ని కోట్లు తిన్నారు అని ఆరోపించట్లేదు అహంకారంతో, దౌర్జన్యంతో ప్రజాధనాన్ని దుర్వినియొగం చేసారు , ఈవేళ ఇంతమంది టిడ్కో బాధితుల సమక్షంలో నేను ప్రశ్నిస్తున్నాను ఎంతమంది ఇక్కడ లోపల నివాసముంటున్నారు, నిన్న 250 కోట్ల రూపాయలతో విద్యుత్ సబ్స్టేషన్ పెట్టామన్నారు మరి అలా అయితే ఇక్కడ ఎన్ని బ్లాకులకు విద్యుత్తు సరఫరానిచ్చారు అని అడిగారు. మిమ్మల్ని అధికారంలో కూర్చోపెట్టింది ప్రజలకు సేవ చేస్తారనీ అంతేకానీ ఏవీ చేయకుండా అహంకారంగా మాట్లాడటానికి కాదన్నారు. ఒకేఒక్క మాట చెపుతున్నాం మేమందరం సిద్ధంగా ఉన్నాం కాకినాడ ప్రజలూ, జనసేన శ్రేణులూ, టిడ్కో బాధితులు అందరం మిమ్మల్ని ఓడించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈవేళ చెపుతున్నాం తామందరం ప్రతి ప్రాంతంలోకీ వెళతామనీ మిమ్మల్ని ఓడించడానికి ఎవరు సిద్ధంగా ఉన్నారో ప్రజలాందరికీ తెలియచేయడానికి అని అన్నారు. మీకు ధైర్యం ఉండి నిజంగా అహంకారం లేకపోతే ఈ 60 రోజులలో అయినా ఏమిచేయగలరో చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయణ, జనసేన నాయకులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తొండపిలో వైసీపీ శ్రేణుల దుర్మార్గపు దాడిని ఖండిస్తున్నాం




శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి: ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు తమ విధివిధానాలను స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని, అటువంటి ప్రచార కార్యక్రమంలో భౌతికదాడులకు దిగి అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్యని సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అన్నారు. ఈ రోజు సాయంత్రం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని, నిన్న ఉత్తరాంధ్రలో సిద్ధం అంటూ సాక్షాత్తు సీఎం గారే నిర్వహించిన సభలో ప్రతిపక్ష నేతల వ్యంగ్య చిత్రాలను ఏర్పాటుచేసి తమ కార్యకర్తల చేత పిడిగుద్దులు గుద్దించడం వారి ఉన్మాద వైఖరికి నిదర్శనమని అన్నారు. ముప్పాళ్ళ మండలం తొండపిలో వైసీపీ శ్రేణులు చేసిన దుర్మార్గపు దాడిని ఖండిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి తవిటి భావనారాయణ మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామంలో పర్యటిస్తున్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గారి బృందంపై జరిగిన రాళ్ల దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ దొంగ అని అరిచినట్లు దాడులు చేసినవారే నాటకాలు ఆడుతూ ఆసుపత్రిలో అడ్మిట్ అయి ఉంటే స్థానిక మంత్రిగారు వారిని పరామర్శించడం, తెలుగుదేశం కార్యకర్తలపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మరో జిల్లా సంయుక్త కార్యదర్శి తిరుమలశెట్టి మల్లీశ్వరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును కోరి, సాధించి ప్రత్యర్థులను గెలవాలి తప్ప భౌతిక దాడులతో కాదని అన్నారు. ఈ పత్రిక సమావేశంలో రాజుపాలెం మండలం ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి, అంచులు అనేష్ కుమార్, నకిరేకల్ మండలం ఉపాధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు,జనసేన పార్టీ కార్యాల ఇన్చార్జి సిరిగిరి మణికంఠ, అంబటి పున్నారావు, తిరుమల శెట్టి సాంబశివరావు, ఐలం ఆదినారాయణ, అవుల నాగరాజు, గలబా మురళి, బత్తిన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పోతిన మహేష్ ఆధ్వర్యంలో వకీల్ సాబ్ పుట్టినరోజు వేడుకలు



శతఘ్ని న్యూస్: విజయవాడ వెస్ట్: జనసేన పార్టీ 40 డివిజన్ సమన్వయకర్త మరియు రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి ఎం హనుమాన్ న్యాయవాది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కేసినేని చిన్ని, ఎం ఎస్ బేగ్ మరియు జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ నగర అధ్యక్షులు మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతన వెంకట మహేష్, తిరుపతి సురేష్ అనూష, దాడిశెట్టి దుర్గారావు, ఎం. శ్యామ్, కోరడ జగదీశ్వర్ ప్రసాద్, జాగు సూరిబాబు, బొమ్మిడి నరసింహస్వామి, ఎం. హరి ప్రసాద్, కె నాగేంద్ర 40 డివిజన్ జనసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిలటరీ మాధవరంలో పల్లెపోరులో బొలిశెట్టి శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం: తాడేపల్లిగూడెం మండలం, మిలటరీ మాధవరం గ్రామంలో మూడవ రోజు పల్లెపోరులో పాల్గొన్న తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ మరియు జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, జనసైనికులు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 30 జనవరి 2024






## పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం రౌండ్ టేబుల్ సమావేశం

శతఘ్ని న్యూస్: నెల్లూరు: రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు పి.టోనీ బాబు అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సమావేశంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలకు చెందిన పవన్ కళ్యాణ్ అభిమాన సంఘ అధ్యక్షులు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షుడు పి.టోనీ బాబు గారు మాట్లాడుతూ.. 1996 సినీ రంగ ప్రవేశంతో ఎందరో ప్రేక్షకుల మనస్సులను గెలుచుకున్నారు. పవన్ కళ్యాణ్ గారు, అన్నయ్య వైవిధ్యమైన నటనతో అభిమానులమైన మనం పవర్ స్టార్ ప్రభంజనంలో అంచెలంచాలగా విరాభిమానులైన ప్రతి సినిమాకు కరపత్రాలు పంచి, బ్యానర్లు కట్టి,ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి మన అభిమానాన్ని చాటుకున్నాము. ఆంధ్రప్రదేశ్ పవన్ కళ్యాణ్ అభిమానల ఐక్యత వర్ధిల్లాలి అనే నినదానంతో ముందుకు సాగుతూ అభిమానం చాటుకుంటూ ఆంధ్రప్రదేశ్ పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం స్థాపించబడినది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పవన్ కళ్యాణ్ విరాభిమానులైన వాళ్ళ అంత ఒకే కార్యాచరణలో ముందుకు సాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉన్నత జీవన ప్రమాణాలను అందించాలని మనోగతంతో కులమతాలకు అతీతంగా 2014 లో అన్నయ్య స్థాపించిన జనసేన పార్టీ ఆవిర్భావం నుండి జనసేన జెండాను మోసి జనసేనాని అభిమానతనికి గుండెనిండా అభిమానంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాము. దశాబ్దల కాలం రాజకీయ ప్రస్థానంలో పడిలేచిన కెరటంలా ఎన్నో ఒడిదాడుకులను, అవరోధాలను ఎదుర్కొని అలుపెరగని పోరాటం చేస్తున్న మన అన్నయ్యకు ప్రతి అభిమాని రాజకీయ కుయుక్తులు చీకట్లను చీలుస్తూ 2024 ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయాలకు దిక్సూచి లాగా నిలిచిన జనసేనానికి గ్రహణం వీడిన సూర్యుని లాగా, ప్రతి పవన్ కళ్యాణ్ అభిమాని సైనికుడై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న వేలాది అభిమానుల అభిమానాన్ని జనసేన ఓటుగా మార్చడానికి కార్యచరణ రూపొందించుకొని జనసేన మరియు జనసేన ని బలపరిచిన అభ్యర్థుల విజయమే ధ్యేయంగా జనసేన అని అత్యున్నత స్థానంలో నిలపడమే లక్ష్యంగా వ్యూహ రూపకల్పనలో భాగంగా 28 1 2024 ఆదివారం ఉదయం నెల్లూరు నగరంలో ఆంధ్ర రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడుతుంది ఈ సమావేశానికి 26 జిల్లాల్లోని పవన్ కళ్యాణ్ అభిమాన సంఘాల నాయకులు జిల్లాకు సంబంధించినటువంటి అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమ చివరి పంక్తులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన అధ్యక్షులు పి.టోనీ బాబు ఐదు ముఖ్యమైన తీర్మానాలతో ప్రమాణాలు చేయడం జరిగింది.

రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమానులందరు ఏకధాటిగా పవన్ కళ్యాణ్ గారి మాటకు కట్టుబడివుండటం. జనసేన బలపరిచిన అభ్యర్థుల విజయం కొరకు ముందుకు సాగడం. పవన్ కళ్యాణ్ అభిమానులు 2014 సం. లో పనిచేసిన ప్రతి కుటుంబాన్ని కలిసి జనసేన బలపరిచిన అభ్యర్థుల విజయం కొరకు తోడ్పడటం. ప్రతి ఇంటిటికి జనాసేనాన్ని మేనిపేస్టోని తీసుకెళ్లడం. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న 26 జిల్లాలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘాల అధ్యక్షులు, పవన్ కళ్యాణ్ గారికి మధ్యలో వారధిగా ఒక నాయకున్ని ఎన్నుకోవడం. పై తీర్మానాలను వచ్చిన ప్రతి ఒక్కరు ఆమోదించి తీర్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండ్రెడ్డి చందు(విజయవాడ), సురేష్(ఒంగోలు), శివ(విజయవాడ), రవి(వినుకొండ), సోమశేఖర్(తిరుపతి), రామకృష్ణ(తెనాల), విజయ్, గోపి(కర్నూలు), అలీ(హైదరాబాద్). నెల్లూరు జిల్లా నుండి డాకత్తి తిరుమల, శ్రీపతి రాము, మురళి, భిమారావు, ప్రవీణ్, కాకి శివ, సుబ్బు, శ్రీనివాసులు, రాము, శ్రీను, వెంకీ, భాను ప్రకాష్, పృథ్వి, అమరావతి రాజా, షాన్వాజ్, బాజి తదితరులు పాల్గొన్నారు.

## నందలూరు మండలంలో జోరు పెంచిన యల్లటూరు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం: నందలూరు మండలంలో జనంలో జనసేన అట్టహాసంగా కొనసాగింది. కనీవినీ ఎరుగని రీతిలో ప్రజాదరణ పొందుతూ ప్రజలతో మమేకమై జనసేన సిద్ధాంతాలని, జనసేన పార్టీ ఎన్నికల గుర్తు "గాజు గ్లాసు" ని ప్రజలకి చేరువ చేస్తున్న నందలూరు మండల జనసైనికులు. ఈ కార్యక్రమానికి ముఖ్యాధితిగా జనసేన నాయకులు మాజీ జడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ జడ్పీటీసీ సభ్యులు షబ్బీర్ అహ్మద్, కడిమిళ్ళ నివాస రాజు (రిటైర్డ్ ఎస్ ఐ)పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు జనసేన పార్టీ నాయకులు ఆకుల చలపతి, భారతాల ప్రశాంత్, గురివిగారి వాసు, తిప్పాయపల్లి ప్రశాంత్, వెలకచర్ల హరిబాబు, మంటి వెంకట సుబ్బయ్య, భత్యాల వినయ్, పైడికొండ్ల సునీల్ గౌడ్, నందు, వెంకటేష్, భారతాల బాలాజీ, సుధాకర్, రవీంద్ర, కార్తీక్, శ్రీను, యానది, రాము మొదలగు జనసైనికులు పాల్గొని జనంలో జనసేన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## కబ్జాకు గురౌతున్న కామన్ సైట్ ను పరిశీలించిన రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గం లోని 15 వ డివిజన్ లో ఉన్న నెహ్రూ నగర్ ఆముదాల అప్పలస్వామి కాలనీ లో ఉన్న కామన్ సైట్ ని అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ఆ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని అక్కడి స్థానిక ప్రజలు రెడ్డి అప్పల నాయుడు వద్ద మొరపెట్టుకున్నారు.. దీనిపై స్పందించిన రెడ్డి అప్పల నాయుడు ఆ స్థలాన్ని జనసేన నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు.. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఏలూరులో మీకు ఓట్లు వేసి మిమ్మల్ని తమ భుజాలపై మోసిన పాపాన ఆ డివిజన్ ప్రజలకు చేసిన ఘనకార్యం ఇదా అని ప్రశ్నించారు.. అలాగే ఈ స్థలం లో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వాటిని అధికారులు అరికట్టాలని కోరారు.. ఈ స్థలం కబ్జాకు గురి అవకుండా చూడాల్సిన బాధ్యత ఏలూరు శాసనసభ్యుడు మేయర్ మున్సిపల్ కమిషనర్ వారికి పై ఉందని వారికి ఈ విధంగా గుర్తు చేస్తున్నామని అన్నారు.. అలాగే కొన్ని చోట్ల చెత్తాచెదారం పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని దీనిపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఈ స్థలాన్ని శుభ్రపరచాలని ఆయన కోరారు.. లేనిపక్షంలో జనసేన పార్టీకి తరపున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్థానిక మున్సిపల్ అధికారులను హెచ్చరించారు.. రానున్న రోజుల్లో జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ స్థలంలో ఏదైనా దేవాలయాలు కానీ,పార్కు కానీ,కమ్యూనిటీ హాల్ కానీ,కళ్యాణ మండపం కానీ ప్రజలకు కావలసిన ఉపయోగపడే విధంగా ఏదైనా నిర్మాణాలను కట్టి ఇస్తామని స్థానిక ప్రజలకు హామీని ఇచ్చారు..ఈ కార్యక్రమంలో పైడి లక్ష్మణరావు, నగిరెడ్డి కాశీ నరేష్, ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, సరిది రాజేష్, కావూరి వాణిశ్రీ,వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్,బోండా రాము నాయుడు, బొత్స మధు, ఎర్రించి ధర్మేంద్ర, కందుకూరి ఈశ్వరరావు, దోసపర్తి రాజు, బుద్ధా నాగేశ్వరరావు, జనసేన రవి, బలరాం, తుమ్మపాల ఉమాదుర్గ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన బొండపల్లి యువత



శతఘ్ని న్యూస్: చీపురుపల్లి నియోజకవర్గం: గరివిడి మండలం, బొండపల్లి గ్రామ యువత, మండల అధ్యక్షులు పెద్ది వెంకటేష్ మరియు రెడ్డి ప్రతాప్, మారుతి, మని ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరిన యువత. అక్కడ గ్రామానికి సంబంధించిన అభివృద్ధి గత పది సంవత్సరాల నుంచి ఏమీ లేదని కనీసం రోడ్లు, సచివాలయం ఇప్పటికీ నిమ్మంచలేదని, గ్రామంలో ఉన్న పెద్ద వారికి కొంత మందికి పించన్ కూడా లేదని, అవి అన్నీ జనసేన పార్టీ ద్వారా సాధ్యమవుతుందని అక్కడ యువతా అంతా నమ్మి ముందుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గరివిడి మండల అధ్యక్షులు పెద్ద వెంకటేష్, ఉత్తరాంధ్ర జోన్ ఎలక్షన్ సభ్యులు బోడసింగి రామకృష్ణ, జిల్లా ప్రచారా కార్యదర్శి ధనాని యేసు, సమన్వయకర్త శ్రీనివాస్ రావు, లక్ష్మనాయుడు, రేడిగి లక్ష్మణ్ రావు, బాలకృష్ణ, శ్రీను, రమణ, ఎడ్ల సంతోష్, ధనుంజయ్, రాము నాయుడు, చిన్నం నాయుడు, కిరన్, కిషోర్, నూకరాజు, శంకర్ అలాగే గ్రామంలో యువత పెద్ద ఎత్తున రావడం జరిగింది.

## జనసేన తోనే మార్పు సాధ్యం



శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గం: సుండుపల్లి మండలం లోని పలు గ్రామాలలో కొండల్ తూర్పు, బడిసి లంక, తిమ్మసముద్రం, పాపన్నగారి పల్లి, కేతిరెడ్డిగారిపల్లి, గడ్డమీదపల్లి, నైనారివరిపల్లి, సుంటావారిపల్లి లలో 139వ రోజు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు సుండుపల్లె వీర మహిళ సుగుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ, వాటిని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ, జనసేన తోనే మార్పు సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు. మండలంలోని ప్రజలు జనసేన తెలుగుదేశం పార్టీకి ప్రజలు నీరాజనాలు అర్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలు జగన్ రెడ్డి పరిపాలన విసుగెత్తి ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపిపార్టీ మద్దతుదారున్ని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు ఎం. వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శ్రీనివాసులు, చౌడయ్య, కత్తి తదితరులు పాల్గొన్నారు.